15.8.1986

# దానిమ్మ రైతులు మోసపోతున్నారు

**అనంతపురం, ఆగస్టు 14 (న్యూస్‌టుడే):** అనంతపురం జిల్లాలోని కొందరు వ్యాపారులు దేశవాళీ దానిమ్మ మొక్కలను కొత్త రకం గణేశ్ దానిమ్మ అని చెప్పి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని తెలిసింది. ఇటీవలనే ఈ కొత్తరకం దానిమ్మ ప్రచారంలోకి వచ్చి రైతుల ఆదరణకు గురయింది. దాన్ని ఆసరాచేసుకుని దళారీ వ్యాపారులు సిరి షోలాపూర్, వగరి, పుణెల ప్రాంతాల నుంచి దేశవాళీరకాల మొక్కలనుతెప్పించి గణేశ్‌దానిమ్మ అని నమ్మించి ఒక్కొక్క మొక్కను తొమ్మిది రూపాయల ధరకు అమ్ముతున్నారు. అసలు ఈ మొక్క ఖరీదు అయిదు రూపాయలుమాత్రమేనని, రవాణా ఛార్జీలు కలుపుకున్నా ఏడు రూపాయలు మించదని తెలిసింది. రైతులకు తగినన్ని మొక్కలు లభ్యంకాకపోవటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా రైతులు మోసపోకుండా సరైన వివరాలకోసం జిల్లా పండ్లతోటల అభివృద్ధి సమాఖ్యను సంప్రదించి శ్రేష్ఠమైన మొక్కలు పొందాలని ఈ కొత్తరకం దానిమ్మను వెలుగులోకి తెచ్చిన ద్రాక్షతోటల సలహాదారు సుధాకర్ సూచించారు.